చెరువులో పడి ఒకరి మృతి

గుడిహత్నూర్, జూలై19 : మండలంలోని ముత్నూర్ చెరువులో శుక్రవారం ప్రమాదవశాత్తు చెరువులో పడి ఒకరు మృతి చెందారు. ఎస్ఐ సయ్యద్ ఇమ్రాన్ కథనం ప్రకారం ఇంద్రవెల్లి మండలం శంకర్ గూడ గ్రామానికి చెందిన బలే రాంబాబు(58) గుడిహత్నూర్ మండలంలోని ముత్నూర్ గ్రామానికి తన బంధువుల ఇంటికి గురువారం వచ్చాడు. శుక్రవారం ఉదయం కాలకృత్యాలు తీర్చుకోవడానికి ఆ గ్రామ సమీపంలోని చెరువు వద్దకు మరో ఇద్దరితో కలిసి వచ్చారు. ప్రమాదవశత్తు కాలు జారి నీటిలో పడిపోయాడు. వెంటనే ఆయన వెంటా ఉన్న వారు గ్రామస్తులు, పోలీసులకు సమాచారం అందించారు. మృతుడు మేనల్లుడు కాంత్రికుమార్ ఫిర్యాదు మెరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సయ్యద్ ఇమ్రాన్ తెలిపారు.

పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

తలమడుగు, జూలై 19 : పురుగుల మందు తాగి యువకుడు ఆత్మ హత్య చేసుకున్న ఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బూరుగుపల్లి గ్రామపంచాయతీలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ఆత్రం విశాల్(18) తండ్రి మద్యం సేవించడం వల్ల ఆరోగ్యం చెడిపోతుం దని మందలించడంతో క్షణికావేశంలో మద్యం మత్తులో మోనోక్రో టోఫాస్ మందు తాగాడు. గమనించి కుటుంబీకులు రిమ్స్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. తండ్రి ఆత్రం అశోక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై సురేందర్ తెలిపారు.

కామట్‌వాడలో ఎమ్మెల్యే పరామర్శ

భీంపూర్, జూలై 19 : మండలంలోని కామట్‌వాడ మాజీ సర్పంచ్ తాటిపెల్లి రత్నాబాయి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అని ల్ జాదవ్ రత్నాబాయి కుమారుడు మాజీ జడ్పీటీసీ తాటిపెల్లి రాజును వివరాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబీకులకు ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యేతో నాయకులు సామ నాగారెడ్డి, గంధం రమణ, జి.నరేందర్‌యాదవ్, సంజీవ్‌రెడ్డి, మేకల నాగయ్య తదితరులున్నారు.

నిరుద్యోగులకు పీజీ డిప్లొమా కోర్సులు

ఎదులాపురం, జూలై 19 : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నిరుద్యోగ యువతీయువకులకు నేషనల్ అకాడమీ ఆఫ్ కాం ట్రాక్షన్ తెలంగాణ గవర్నమెంట్ సొసైటీ ద్వారా పీజీ డిప్లొమా కోర్సు ఒక సంవత్సరం పాటు నిర్వహిస్తున్నట్లు న్యాక్ ఏడీ నాగేంద్రం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీ కోర్సు లకు జనరల్ సివిల్ ఇంజనీర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు దరఖా స్తులు చేసుకోవచ్చాన్నారు. డిప్లొమా కోర్సు జెఎన్‌టీయూ, సీపీఎంలో 20వబ్యాచ్, క్యూఎస్‌సీఎంలో 9వ బ్యాచ్ ప్రారం భం అవుతుందన్నారు. అభ్యర్థులు వచ్చే నెల 10వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని సూచిచంచారు. వివరాలకు న్యాక్ సిబ్బంది ద్యావంత్ రమేశ్ సెల్ 9866565156ని సంప్ర దించాలన్నారు.

గుట్కా పట్టివేత

బోథ్, జూలై 19 : బోథ్, సోనాలల్లో గుట్కా విక్రయిస్తు న్నారన్న సమాచారం మేరకు శుక్రవారం ఎస్ఐ రాము ఆధ్వ ర్యంలో పలు దుకాణాల్లో సిబ్బందితో కలిసి దాడులు నిర్వహిం చారు. బోథ్‌లోని పలు దుకాణాల్లో దాడి చేసి రూ.26,318, సోనాలలో రూ.8400 విలువ గల గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గుట్కా విక్రయిస్తున్న వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వైస్ చైర్మన్ రౌడీయిజం, అవినీతి పెరిగింది

- అవిశ్వాసం కోసం కాంగ్రెస్ కౌన్సిలర్లు సైతం సంతకాలు చేశారు
- బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ విభాగం అధ్యక్షుడు సలీం పాషా

పెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్‌మైనార్టీ విభాగం పట్టణ అధ్యక్షుడు సలీం పాషా

ఎదులాపురం, జూలై19 : మున్సిపల్‌లో మాజీ వైస్ చైర్మన్ జహీర్ రంజాని అవినీతి, ఆగడాలు పెచ్చరిల్లడమే అవిశ్వాసం ప్రవేశపెట్ట డానికి ప్రధాన కారణమని బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ విభాగం అధ్య క్షుడు సలీం స్పష్టం చేశారు. శుక్రవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలువురు నేతలతో కలిసి ఆయన మాట్లాడారు.. కాంగ్రెస్ నేత కంది శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. వైస్ చైర్మన్ అవిశ్వాసం కోసం కాంగ్రెస్ కౌన్సిలర్లు సైతం సంతకాలు చేసిన విషయాన్నీ గుర్తు చేశారు. జహీర్ రంజాని కాంగ్రెస్‌లో చేరే సమయంలో స్వంత పార్టీకి చెందిన మైనార్టీ నేతలు తీవ్రంగా వ్యతిరేకించారని పేర్కొ న్నారు. వైస్ చైర్మన్ రౌడీయిజం, అవినీతి పెరగడమే అవిశ్వాసా నికి దారి తీసిందని, అందుకు అన్ని పార్టీల కౌన్సిలర్లు తమ మద్దతు తెలిపారని గుర్తుచేశారు. అధికారం ఉన్నన్ని రోజులు అను భవించిన మాజీ వైస్ చైర్మన్... బీఆర్ఎస్ అధికారం నుంచి దిగి పోగానే కాంగ్రెస్ పార్టీలో చేరడం దేనికి నిదర్శనమని ప్రశ్నిం చారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసిపోయాయని చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. గత జెడ్పీ చైర్మన్ ఎన్నిక సమయంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి పని చేశాయని గుర్తు చేశారు. మాజీ మంత్రి జోగురామన్న మైనార్టీల సంక్షేమం కోసం విశేష కృషి చేశా రని, భవిష్యత్తులోనూ తిరిగి వైస్ చైర్మన్ ఎన్నిక జరిగితే ముస్లిం అభ్యర్థినే నిలబెడతారని స్పష్టం చేశారు. మీకు దమ్ముంటే ముస్లిం అభ్యర్థికి మద్దతు ఇవ్వాలన్నారు. సమావేశం లో మున్సిపల్ కోఆ ప్షన్ సభ్యుడు ఏజాజ్‌ఖాన్, నాయకులు సలీం ఉద్దీన్,మోబిన్, ఇంతియాజ్ తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఎదులాపురం, జూలై 19 : విద్యుత్ సరఫరాలో శనివారం అంతరాయం ఉంటుందని టీజీ ఎన్పీడీసీఎల్ సూపరింటెం డెంట్ ఇంజనీర్ ఆర్ చౌహాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలి పారు. శనివారం ఆదిలాబాద్ మండలంలోని ఖానాపూర్, బోరజ్, కైలాస్‌నగర్ సబ్‌స్టేషన్ మర మ్మతు కారణంగా ఉదయం 9:00 గంటల నుంచి 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. దీనివల్ల ఆదిలాబాద్ పట్టణంలోని ఖానాపూర్, సోనార్గాలీ, బొక్కల గూడ, కొలిపురా, మసూద్‌చౌక్, ధంగార్ గాలీ, శాంతినగర్, బోరజ్, పిప్పవార్‌వాడ, మడగాడ, కామాయి, డోలరా, సిర్సన్న, గూడ, నిరాల, బాలపూర్, తర్నం, పూసాయి, ఓల్డ్ హౌసింగ్ బోర్డు, ఆర్ఆర్,అంటెండర్‌కాలనీ, ఏరోడ్రం, కుమ్మారి వాడ,వాల్మికి నగర్,గణేష్‌నగర్ పరిధిలలో విద్యుత్‌కు అంత రాయం ఉంటుందన్నారు. ఈ అంతరాయానికి విద్యుత్ విని యోగదారులందరూ సహకరించాలన్నారు.

అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

ఎదులాపురం, జూలై19 : కేజీబీవీ కళాశాలలు, పాఠశాలల్లో బోధించేందుకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిం చగా... శుక్రవారం డీఈవో కార్యాలయంలో అభ్యర్థుల సర్టిఫికేషన్‌ను పరిశీలించారు. కేజీబీవీ సెక్టోరియల్ అధికారి ఉదయ శ్రీ అభ్య ర్థుల సర్టిఫికేషన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ... కేజీబీవీ కళాశాల, పాఠశాలలో బోధన సిబ్బందిని నియ మించేందుకు ఇటీవల నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. దర ఖాస్తుల అభ్యర్థుల నుంచి 1 పోస్టుకు ముగ్గురు చొప్పున సర్టిఫి కేట్ల వేరిఫికేషన్‌ను పిలవడం జరిగిం దన్నారు. గత సంవత్సరం మిగిలిన క్యారిఫార్వర్డ్ 13 పోస్టులు మినహా మిగలిన 7 పోస్టు లకు దరఖాస్తులను ఆహ్వానించాము. వెరిఫికేషన్ అనంతరం కమిటీ అభ్యర్థులను ఫైనల్ చేస్తుందన్నారు. ఫైనల్ అయిన వారికి రెండు రోజుల్లో అర్డర్ కాపీలు ఇస్తామన్నారు.

సఖీ ఆధ్వర్యంలో అవగాహన

ఎదులాపురం, జూలై 19 : ఎంత కష్టం వచ్చిన చదవును మధ్యలో అపొద్దని జిల్లా మహిళా సాధికారత కేంద్రం కో ఆర్డి నేటర్ యశోద అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నంబర్ వన్‌లో జిల్లా మహిళ సాధికారత కేంద్రం మరియు సఖీ కేంద్రం సంయుక్తంగా 100 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మహిళా సాధికారత పై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమం లో సఖి కేంద్రం సిబ్బంది ప్రవీణ పాఠశాల ప్రిన్సిపాల్ నీల దేవి ఉపాధ్యాలు, విద్యార్థులు పాల్గొ న్నారు.

ఉపాధ్యాయుడి కోసం..విద్యార్థుల ఎదురు చూపు

గంగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడి కోసం ఎదురు చూస్తున్న విద్యార్థులు

గంగాపూర్ పాఠశాలలో మాట్లాడుతున్నగ్రామస్తులు

నార్నూర్, జూలై 19 : ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడి కోసం విద్యార్థులు ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొందని గ్రామ స్తులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం నార్నూర్ మండలంలోని గంగాపూర్ డీఎన్‌టీపీఎస్ పాఠశాలలో స్థానికులు మాట్లా డుతూ..పాఠశాలకు గత మూడు రోజుల నుంచి ఉపాధ్యాయులు పాఠశాలకు రావాటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోజు పిల్లలు బడికి వచ్చి ఇంటికి వెళ్లిపోతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయులు లేకపోవటంతో ప్రైవేటు పాఠశాలలకు పిల్లలను పంపించాల్సిన దుస్థితి ఏర్పాడిందని వాపోయారు. ఇప్ప టికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి గిరిజన నిరుపేద పిల్ల లకు విద్యనందించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పెరటికోళ్ల పెంపకంపై దృష్టి సారించాలి

పెరటికోళ్ల పెంపకాన్ని పరిశీలిస్తున్న ఐకేపీ సిబ్బంది

జైనథ్, జూలై 19 : మండలంలోని ఆయా గ్రామాల్లోని స్వయం సహాయక సంఘాల మహిళలు పెరటి కోళ్ల పెంపకంపై దృష్టి సారించాలని ఐకేపీ ఏపీఎం నాగుల భగవాండ్లు అన్నారు. మహిళాశక్తి పథకం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆనంద్‌పూర్ గ్రామంలో దశరథ్ రాంరెడ్డి (బ్యాక్ మార్ట్ పౌల్ట్రీ) పెరటి కోళ్ల పెంపకం ఫామ్ హౌస్‌ను మహిళలు ఐకేపీ సిబ్బంది సందర్శించారు. ఈ సందర్భంగా ఐకేపీ ఏపీఎం భగవాన్ మాట్లాడుతూ పెరటికోళ్ల పెంపకానికి 118 సంఘాలను ఎంపిక చేశామన్నారు. వారికి రూ.250 నుంచి రూ.5 వేల వరకు ఒకొక్కరికి 25 కోళ్లను అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఐకేపీ కమ్యూనిటీ కోఆర్డినేటర్లు వై.వెంకట్ రెడ్డి, గోడం గంగారాం, శ్రీనివాస్ రెడ్డి, గోక శ్రీనివాస్ రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

వరి నాట్లలో బిహార్ కూలీలు

సోన్ మండలం బొప్పారంలో వరి నాటు వేస్తున్న బిహార్ కూలీలు

సోన్, జూలై 19 : నిర్మల్ జిల్లాలో గత నెలలో పోసిన వరినారు ప్రస్తుతం వరి నాటుకు రావడంతో బోర్ల కింద వరి సాగు ముమ్మరంగా సాగుతోంది. అయితే బిహార్ రాష్ట్రానికి చెందిన కూలీలు ఇక్కడికి వచ్చి వరి నాట్లు వేస్తున్నారు. ఎకరాకు రూ. 5వేల చొప్పున రోజుకు ఐదు ఎకరాల వరకు వరి నాటును వేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. నిర్మల్, సోన్ మండలంలోని ఆయా గ్రామాల్లో బోర్లు, చెరువులు, కెనాల్ వరి పంటను సాగు చేస్తున్నారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

ఇ-టెండర్ కోరుతూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా) PUB/0697

దిగువ తెలిపిన పనుల కొరకు CE/C/ P& Sy./SC కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్, SC రైల్వే, సికింద్రాబాద్ వారు భారత రాష్ట్రపతి తరపున, ఇ-టెండర్లు కోరుచున్నారు.

1. **NIT నం.** EPC-08-CAO-C-SC-2024 **తేదీ:** 15.07.2024, **పని పేరు:** SCR కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్: తెలంగాణ రాష్ట్రంలో ముద్ఖేడ్-మేడ్చల్ డబ్లింగ్ ప్రాజెక్టుకు సంబంధించి దక్షిణ మధ్యరైల్వేలో విద్యుదీకరణ మరియు సిగ్నలింగ్ పనులతో సహా (కి.మీ. 458.825 నుండి 461.125 వరకు (అనగా) 2.3 కి.మీ. నిజామాబాద్ మినహా) నవిపేట్ స్టేషన్ కి.మీ. 446.900 (మినహా) నుండి ఇందల్వాయి స్టేషన్ కి.మీ. 482.900 వరకు (33.70 కి.మీ) (సహా) మధ్య ట్రాక్ డబ్లింగ్ యొక్క ఇంజినీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ కన్‌స్ట్రక్షన్ (EPC) కాంట్రాక్ట్. **అంచనా వ్యయం:** రూ. 318,90,30,951.44/-, **బయానా:** రూ. 1,00,00,000.00/-, **పూర్తిచేయు కాలం:** 24 (ఇరవై నాలుగు)నెలలు, **ప్రారంభ తేది:** 30.09.2024న 15.00 గం.

2. **NIT నం.** PMS-10-CAO-C-SC-2024, **తేదీ:** 15.07.2024, **పని పేరు:** SCR కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్: హైదరాబాద్ డివిజన్ - SCR యొక్క హైదరాబాద్ డివిజన్‌లో విద్యుదీకరణ మరియు సిగ్నలింగ్ పనులతో సహా ముద్ఖేడ్ (మినహా) కి.మీ. 372.561 నుండి మేడ్చల్ (మినహా) కి.మీ. 592.171 మధ్య ట్రాక్ ప్రతిపాదిత డబ్లింగ్ కొరకు ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ సర్వీసులు (PMS) ఏర్పాటు చేయుటకు అథారిటీ ఇంజినీర్ నియమాకం. **అంచనా వ్యయం:** రూ. 41,61,44,000.00/-, **బయానా:** రూ. 22,30,700.00/-, **పూర్తిచేయు కాలం:** 60 (అరవై)నెలలు, **ప్రారంభ తేది:** 11.09.2024న 15.00 గం.

1) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు వెబ్‌సైట్ **https://ireps.gov.in**కు లాగిన్ కాగలరు.
2) టెండరు దాఖలు చేయు కాలవ్యవధిలో అనగా టెండరు ముగింపుకు ముందస్తుగా పదిహేను రోజుల్లోగా టెండరుదారులు తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చెయ్యాలి.
3) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణల (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీచెయ్యబడును) కొరకు గమనించగలరు.

చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్/నిర్మాణం/సికింద్రాబాద్

టెండర్ ప్రకటన PUB/0699

దిగువ తెలిపిన పనుల కొరకు సీనియర్ డివిజన్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్యరైల్వే, సికింద్రాబాద్ వారు భారత రాష్ట్రపతి తరపున 19.08.2024న 11.30 గం. వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఓపెన్ టెండర్లు కోరుచున్నారు.

1. **టెండరు నం. Y/SG/36/2024-25/06, తేదీ:** 19.07.2024, **పని పేరు:** రెండు సంవత్సరాల కాలానికి హైదరాబాద్ డివిజన్‌లోని 37 డేటా లాగర్స్ మరియు యాన్సిలరీ ఎక్విప్‌మెంట్ మరియు 2 ఫ్రంట్ ఎండ్ ప్రాసెసర్ కొరకు వార్షిక నిర్వహణ కాంట్రాక్ట్. **ప్రకటిత విలువ:** రూ. 22,58,399.64/-, **బయానా:** రూ. 45,200/-.

సీనియర్ డివిజన్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్, హైదరాబాద్
A0888

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https:// www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి.

రాష్ట్రాభివృద్ధిలో నాబార్డ్ కీలక పాత్ర

- తెలంగాణ చీఫ్ జనరల్ మేనేజర్ సుశీల చింతల

హైదరాబాద్, జూలై 19 (నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో నాబార్డ్ కీలక పాత్ర పోషించిం దని నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్(నాబార్డ్) తెలంగాణ చీఫ్ జనరల్ మేనేజర్ చింతల సుశీల్ అన్నారు. 43వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లోని ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన సదస్సులో ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక పథకాలలో నాబార్డ్ భాగ స్వామ్యం కావడం గర్వకారణంగా ఉందన్నారు. నాబార్డు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉండే రైతులకు ఆర్థికంగా సహాయ సహకారాలు అందించడంతోపాటు ఇంక్యూబేషన్ సెంటర్‌లతో స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి పలు చర్యలు తీసుకుంటున్నదన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక, ప్రణాళికాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు మాట్లాడుతూ..నాబార్డు ప్రోత్సాహంతో పంటలపైన కాకుండా వ్యవసాయ అనుబంధ రంగాలైన పాల ఉత్పత్తులు, పౌల్ట్రీ, ఫిషరీస్ తదితర రంగాలద్వారా కూడా ఆదాయం గణనీయంగా పెరుగుతున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడేనాటికి తలసరి ఆదాయంలో 10వ స్థానంలో ఉన్న రాష్ట్రం, ప్రస్తుతం మూడో స్థానానికి ఎగబాకిందన్నారు. ఈ సందర్భంగా టీఎస్‌సీఏబీ అధ్యక్షుడు ఎం రవీందర్ రావు మాట్లాడుతూ.. వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని నాబార్డ్ గ్రాస్ రూట్ స్థాయిలో వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

కార్పొరేట్లకు నో చాన్స్

ముంబై, జూలై 19: బ్యాంకుల ప్రమోటర్లుగా కార్పొరేట్లను అనుమతించే యోచనేదీ ప్రస్తుతానికి లేదని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ స్పష్టం చేశారు. శుక్రవారం ఇక్కడ ఓ జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో దాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిగిన ప్రశ్నకే పైవిధంగా బదులిచ్చారు. వ్యాపార సంస్థలు బ్యాంకులను ఏర్పాటుచేస్తే బ్యాంకింగ్ ప్రయోజనాలు దెబ్బతింటాయన్నారు.

స్టాక్ మార్కెట్లకు మైక్రోసాఫ్ట్ దెబ్బ

ముంబై, జూలై 19: దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస లాభాలకు శుక్రవారం బ్రేక్ పడింది. రికార్డు స్థాయి గరిష్ఠాల్లో మదుపరులు లాభాల స్వీకరణకు మొగ్గుచూపారు. మరోవైపు మైక్రోసాఫ్ట్‌లో సాంకేతిక సమస్య అంతర్జాతీయ మార్కెట్లను కుదిపేసింది. ఈ పరిణామం భారతీయ మార్కెట్ల నష్టాలను మరింత పెంచింది. ఈ క్రమంలోనే బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 738.81 పాయింట్లు లేదా 0.91 శాతం పడిపోయి 81 వేల మార్కుకు దిగువన 80,604.65 వద్ద ముగిసింది. నిజానికి తీవ్ర ఒడిదొడుకుల్లోనే ట్రేడింగ్ సాగింది. ఒకానొక దశలో గురువారం ముగింపుతో చూస్తే 244 పాయింట్లకుపైగా ఎగిసి ఆల్‌టైమ్ హైని తాకుతూ 81,587.76 వద్దకు సూచీ వెళ్లింది. అయితే ఈ ఉత్సాహం ఎంతోసేపు నిలబడలేకపోయింది. ఇన్వెస్టర్లు అమ్మకాల ఒత్తిడిలోకి జారుకోవడంతో 844.36 పాయింట్ల నష్టాన్ని సెన్సెక్స్ మూటగట్టుకోవడం గమనార్హం. చివరకు కొంతమేర కోలుకున్నా.. నష్టతీవ్రత ఎక్కువగానే ఉన్నది. అలాగే నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 269.95 పాయింట్లు లేదా 1.09 శాతం దిగజారి 24,530.90 వద్ద స్థిరపడింది. ఇంట్రా-డేలో మునుపెన్నడూ లేనివిధంగా 24,854.80 స్థాయికి చేరినా.. నిలదొక్కుకోలేకపోయింది. ఈ నేపథ్యంలోనే 292.7 పాయింట్ల మేర నష్టపోయింది. అయితే ఆఖర్లో కాస్త కోలుకున్నది. అంతకుముందు 4 రోజుల పాటు స్టాక్ మార్కెట్లు లాభాల్లోనే కదలాడిన విషయం తెలిసిందే. సెన్సెక్స్ 1,446.12 పాయింట్లు లేదా 1.80 శాతం పుంజుకున్నది.

8 లక్షల కోట్ల సంపద ఆవిరి

స్టాక్ మార్కెట్ల నష్టాల నేపథ్యంలో మదుపరుల సంపద ఈ ఒక్కరోజే లక్షల కోట్ల రూపాయల్లో హరించుకుపోయింది. బీఎస్ఈ నమోదిత సంస్థల మార్కెట్ విలువ రూ.8 లక్షల కోట్లదాకా ఆవిరైపోయింది. రూ.7,94,059.53 కోట్లు క్షీణించి రూ.4,46,38,826.75 కోట్ల (5.34 ట్రిలియన్ డాలర్లు)కు పరిమితమైంది. వరుస లాభాల మధ్య మదుపరుల సంపద రూ.455 లక్షల కోట్లనూ తాకిన సంగతి విదితమే.

రంగాలవారీగా..

మెటల్ రంగ షేర్లు అత్యధికంగా 4.11 శాతం పడిపోయాయి. కమోడిటీస్ 3.07 శాతం, చమురు-గ్యాస్ 2.87 శాతం, విద్యుత్తు 2.67 శాతం, ఆటో 2.53 శాతం, యుటిలిటీస్ 2.51 శాతం, రియల్టీ 2.44 శాతం, సేవలు 2.42 శాతం చొప్పున నష్టపోయాయి. టాటా స్టీల్ షేర్ విలువ 5 శాతానికిపైగా దిగజారింది. జేఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా మోటర్స్, ఎన్టీపీసీ, అల్ట్రాటెక్ సిమెంట్, టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, పవర్‌గ్రిడ్, మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు మదుపరులను ఆకట్టుకోలేకపోయాయి.

గ్లోబల్ మార్కెట్లలో..

మైక్రోసాఫ్ట్‌లో తలెత్తిన సాంకేతిక సమస్య.. అన్ని రంగాలనూ ప్రభావితం చేసింది. దీంతో ఆయా దేశాల స్టాక్ మార్కెట్లపైనా ఈ ప్రభావం కనిపించింది. ఆసియా దేశాల్లో ప్రధానంగా దక్షిణ కొరియా, జపాన్, హాంకాంగ్ సూచీలు నష్టాలను చవిచూశాయి. చైనా సూచీ లాభపడింది. అలాగే కీలక ఐరోపా మార్కెట్లలో ఫ్రాన్స్, జర్మనీ, బ్రిటన్ సూచీలూ నష్టపోయాయి. గురువారం నష్టాల్లో ముగిసిన అమెరికా మార్కెట్లూ.. శుక్రవారం తీవ్ర ఒడిదొడుకుల్లో ట్రేడ్ అయ్యాయి. మైక్రోసాఫ్ట్ దెబ్బకు విమానయాన సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. బ్యాంకింగ్, మీడియా రంగాల్లోనూ ఇబ్బందులు తలెత్తాయి. కాగా, భారతీయ స్టాక్ మార్కెట్లపై సాంకేతికంగా మైక్రోసాఫ్ట్ ప్రభావం లేదని బీఎస్ఈ, ఎన్ఎస్ఈలు ప్రకటించాయి.

వాణిజ్యం

రూపాయికి చిల్లులు

_7 పైసలు పడిపోయిన విలువ_

ముంబై, జూలై 19: రూపాయికి మరిన్ని చిల్లులు పడ్డాయి. ఫారెక్స్ మార్కెట్లో డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ చారిత్రక కనిష్ఠ స్థాయికి జారుకున్నది. మరో 7 పైసలు తరిగిపోయి 83.70కి జారుకున్నది. అంతర్జాతీయ మార్కెట్లో డాలర్‌కు అనూహ్యంగా డిమాండ్ నెలకొనడంతోపాటు ఈక్విటీ మార్కెట్లు డీలా పడటం కరెన్సీ పతనానికి ప్రధాన కారణమని ఫారెక్స్ డీలర్ వెల్లడించారు. గ్లోబల్ మార్కెట్లో ఇంధన ధరలు భగ్గుమనడంతో రూపాయిపై ఒత్తిడి పెరిగిందని, ఆర్బీఐ జోక్యం చేసుకున్నప్పటికీ పతనం మాత్రం ఆగలేదు. 83.64 వద్ద ప్రారంభమైన డాలర్-రూపీ ఎక్స్చేంజ్ రేటు ఇంట్రాడేలో 83.60 గరిష్ఠ స్థాయికి చేరుకోగా, 83.70 కనిష్ఠ స్థాయికి జారుకున్నది. చివరకు 7 పైసలు తగ్గి చారిత్రక కనిష్ఠ స్థాయికి పడిపోయినట్లు అయింది. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా నిధులు కుమ్మరిస్తుండటం, రూపాయి పతనానికి అడ్డుకట్ట వేయడానికి ఆర్బీఐ చర్యలు తీసుకుంటేనే తిరిగి కోలుకునే అవకాశాలున్నాయని చెప్పారు. డాలర్-రూపీ ఎక్స్చేంజ్ రేటు 83.40-83.90 స్థాయిలో ఉండనున్నట్లు తెలిపారు.

టీ హబ్‌తో తమిళనాడు టెక్నాలజీ హబ్ జట్టు

హైదరాబాద్ సిటీబ్యూరో, జూలై 19(నమస్తే తెలంగాణ): టీ హబ్‌తో తమిళనాడు టెక్నాలజీ హబ్ సంస్థ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ ఒప్పందంతో దేశ వ్యాప్తంగా ఆవిష్కరణలను పెంపొందించడానికి, స్టార్టప్ కార్యకలాపాల పురోగతి సాధించడానికి ఇరు సంస్థలు కలిసి పనిచేయనున్నాయని టీ హబ్ ప్రతినిధి తెలిపారు. యువత ఆలోచనలను వ్యాపార నమూనాగా రూపొందించేందుకు అవసరమైన సాంకేతిక, ఆర్థిక, మార్గనిర్దేశం ఇచ్చేలా రెండు సంస్థలు కలిసి పనిచేయనున్నాయని తెలిపారు.

పేటీఎం నష్టం 840 కోట్లు

న్యూఢిల్లీ, జూలై 19: రిజర్వు బ్యాంక్ దెబ్బతో ఆర్థిక సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్న పేటీఎం మరో షాక్ తగిలింది. జూన్ త్రైమాసిక ఆర్థిక ఫలితాల్లో కంపెనీకి రూ.840 కోట్ల నష్టం వచ్చినట్లు ప్రకటించింది. స్టాక్ మార్కెట్లో అడుగుపెట్టిన తర్వాత ఇంతటి భారీ స్థాయిలో నష్టాన్ని నమోదు చేసుకోవడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఏడాది క్రితం ఇదే త్రైమాసికంలో సంస్థ రూ.358.4 కోట్ల నష్టాన్ని నమోదు చేసుకున్నది.

విప్రో లాభం 3 వేల కోట్లు

బెంగళూరు, జూలై 19: దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన విప్రో ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. జూన్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ రూ.3,003.2 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. 2023-24 ఏడాది ఇదే త్రైమాసికంలో వచ్చిన లాభంతో పోలిస్తే 4.6 శాతం వృద్ధి కనబరిచినట్టు పేర్కొంది. కానీ, కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 3.8 శాతం తగ్గి రూ.21,963.8 కోట్లకు పరిమితమైంది. ఈ సందర్భంగా కంపెనీ సీఈవో, ఎండీ శ్రీని పిల్లై మాట్లాడుతూ..ఈ ఏడాది లాభాలతో ఆరంభించినట్టు, ముఖ్యంగా బిలియన్ డాలర్ల కంటే అతి విలువైన ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు చెప్పారు. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ బీమా(బీఎఫ్ఎస్ఐ), కన్స్యూమర్ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.

ఏడాదిలోగా 12 వేల ఉద్యోగాలు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా 10-12 వేల మంది సిబ్బందిని క్యాంపస్‌లతోపాటు ఇతర మార్గాల ద్వారా నియమించుకునే ఆలోచనలో విప్రో ఉన్నది. తొలి త్రైమాసికంలో 337 మంది చేరడంతో మొత్తం సిబ్బంది సంఖ్య 2,34,391కి చేరుకున్నారు.

రిలయన్స్‌కు చమురు సెగ

- క్యూ1లో 5 శాతం తగ్గిన నికర లాభం

న్యూఢిల్లీ, జూలై 19: దేశంలో అత్యంత విలువైన సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ లాభాలకు చమురు సెగ గట్టిగానేతాకింది. రిఫైనింగ్ మార్జిన్లు తక్కువగా ఉండటంతోపాటు పెట్రోకెమికల్ మార్జిన్లు తగ్గడంతో ఆర్థిక ఫలితాలపై ప్రభావం చూపింది. టెలికం, రిటైల్ రంగాలు రాణించినప్పటికీ మిగతా రంగాలు నిరాశాజనక పనితీరు కనబరిచాయి. దీంతో గడిచిన త్రైమాసికానికిగాను కంపెనీ రూ. 15,138 కోట్లు(ప్రతి షేరుకు రూ. 22.37) కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది వచ్చిన రూ. 16,011 కోట్లు(ప్రతిషేరుకు రూ.23.66) పోలిస్తే 5 శాతం తగ్గింది. జనవరి-మార్చి త్రైమాసికంలో నమోదైన రూ.18,951 కోట్ల లాభంతో పోలిస్తే 20 శాతం తగ్గింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.2.31 లక్షల కోట్ల నుంచి రూ.2.57 లక్షల కోట్లకు ఎగబాకింది.



రిటైల్ ఆకర్షణీయం

రిలయన్స్ రిటైల్ వెంచర్ లిమిటెడ్ ఆకర్షణీయమైన లాభాలను ప్రకటించింది. జూన్ త్రైమాసికానికిగాను రూ.75,615 కోట్ల స్థూల ఆదాయంపై రూ.2,549 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.69,948 కోట్ల ఆదాయంతో పోలిస్తే 8.1 శాతం వృద్ధి నమోదుకాగా, రూ. 2,436 కోట్ల నికర లాభంతో పోలిస్తే 4.63 శాతం ఎగబాకింది. గత త్రైమాసికంలో కొత్తగా 331 రిటైల్ అవుట్‌లెట్లను ప్రారంభించతో మొత్తం సంఖ్య 18,918కి చేరుకున్నాయి.

చమురు, గ్యాస్ వ్యాపారాలు బలహీనంగా ఉన్నప్పటికీ కన్స్యూమర్ విభాగాలు రాణించాయి. డిజిటల్ సర్వీసెస్, రిటైల్ రంగాలకు కస్టమర్ల నుంచి ఆశించిన స్థాయిలో కంటే అధికంగా మద్దతు ఉండటంతో ఈ విభాగాలను మరింత వేగవంతంగా విస్తరించనున్నాం.

- ముకేశ్ అంబానీ, రిలయన్స్ సీఎండీ

- జియో కస్టమర్లు 48.18 కోట్ల నుంచి 48.97 కోట్లకు పెరిగాయి. సరాసరిగా ఒక్కో కస్టమర్‌పై వచ్చే ఆదాయం రూ. 180.5 నుంచి రూ.181.7 పెరిగింది.
- తలసరి డాటా వినిమయం నెలకు 30.3 జీబీ లేదా రోజుకు జీబీ డాటా కంటే అధికంగా నమోదైంది.
- కంపెనీ రుణాలు రూ.1.16 లక్షల కోట్ల నుంచి రూ.1.12 లక్షల కోట్లకు తగ్గాయి.
- కేజీ బేసిన్‌లో రోజుకు 28.7 మిలియన్ స్టాండర్డ్ క్యూబిక్ మీటర్ల గ్యాస్‌ను ఉత్పత్తి చేస్తున్నది.

జియో లాభం 5,445 కోట్లు

దేశీయ టెలికం దిగ్గజం రిలయన్స్ జియో లాభాలతో కళకళలాడుతున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికిగాను సంస్థ రూ.5,445 కోట్ల నికర లాభాన్ని గడించింది. ఏడాది క్రితం ఇదే త్రైమాసికంలో వచ్చిన లాభంతో పోలిస్తే 12 శాతం ఎగబాకింది. వరుస త్రైమాసికాలతో పోలిస్తే 2 శాతం వృద్ధి కనబరిచింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 10 శాతం ఎగబాకి రూ.26,478 కోట్లకు చేరుకున్నట్లు ప్రకటించింది.